Birthday Anniversary of Savithri bhai Phule on 3rd January 2025




ANDHRA MAHILA SABHA ARTS & SCIENCE COLLEGE FOR WOMEN
Andhra Mahila Sabha
ARTS & SCIENCE COLLEGE FOR WOMEN
WOMEN CELL
GPS Map Camera
Hyderabad, Telangana, India
5/3, 2-2-5/3, Osmania University Rd, Vidya Nagar,
Amberpet, Hyderabad, Telangana 500013, India
Lat 17.406255° Long 78.51541°
03/01/25 12:40 PM GMT +05:30
Google


ANDHRA MAHILA SABHA ARTS & SCIENCE COLLEGE FOR WOMEN
Andhra Mahila Sabha
GPS Map Camera
Google
Hyderabad, Telangana, India
1-9-698/81, Vidya Nagar, Adikmet, Hyderabad, Telangana 500044, India
Lat 17.40632° Long 78.515398°
03/01/25 01:36 PM GMT +05:30


GPS Map
Camera Lite
1-9-698/81, Vidya Nagar, Adikmet, Hyderabad, Telangana 500044, India
Latitude
17.40639362°
Longitude
78.51543762°
Local 12:01:27 PM
GMT 06:31:27 AM
Altitude 508 meters
Friday, 03.01.2025


ANDHRA MAHILA SABHA ARTS & SCIENCE COLLEGE FOR WOMEN
GPS Map Camera
Google
Hyderabad, Telangana, India
5/3, 2-2-5/3, Osmania University Rd, Vidya Nagar, Amberpet, Hyderabad, Telangana 500013, India
Lat 17.406269° Long 78.515372°
03/01/25 01:23 PM GMT +05:30


ANDHRA MAHILA SABHA ARTS & SCIENCE COLLEGE FOR WOMEN
Andhra Mahila Sabha
ARTS & SCIENCE COLLEGE FOR WOMEN
WOMEN CELL
Andhra Mahila Sabha
ARTS & SCIENCE COLLEGE FOR WOMEN




నమస్తే తెలంగాణ

# ‘మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి’

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి జరుగుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, సీనియర్ జర్నలిస్టు వనజ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో ‘ఎంపవర్ ఏ ఉమెన్, ఎంపవర్ ఏ నేషన్: ద రిపుల్ ఎఫెక్ట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్’పై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాలాచారి, వనజ ముఖ్యవక్తలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో సావిత్రీబాయి పూలే అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. బాలికల విద్య కోసం ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి రజిని, ప్రిన్సిపాల్ కె. ఝాన్సీరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ కరుణాదేవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. ప్రమీల, ఉమెన్ సెల్ కన్వీనర్ హిమబిందు పాల్గొన్నారు.




సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారిని సన్మానిస్తున్న నిర్వాహకులు

05/01/2025 | Hyderabad | Page : 6
Source : https://epaper.ntnews.com/

బోయినపల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక

క్యులర్ డివైస్ క్లోజర్లతో శస్త్ర చికిత్స చేసినట్లు డాక్టర్

ఇంటర్వెన్షనల్ ఆబ్జెక్టివ్ బృందం పాల్గొంది

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బోరబండలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలు జనవిజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర రావు పాల్గొని మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావం సైన్స్ ప్రాముఖ్యతను గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక జూబ్లీహిల్స్ జోన్ కమిటీ కార్యదర్శి వసువులేటి రమాదేవి మాట్లాడుతూ సావిత్రిబాయి జీవిత విశేషాలు గురించి వివరించారు. ముఖ్యంగా సావిత్రిబాయి ఒక దృఢ సంకల్పంతో బాలికల విద్య గురించి, మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సాహసోపేతంగా శ్రమించిందన్నారు. అలాగే సావిత్రిబాయి కవితను పిల్లలతో పలికించారు. శిశు సంక్షేమ శాఖలో ఆఫీసర్ గా పనిచేసి రిటైర్ అయిన విజయ్ వాణి మాట్లాడుతూ, దాదాపు కొన్ని వందల ఏండ్ల సంవత్సరాల తర్వాత కూడా, ముఖ్యంగా ఆడపిల్లల రక్షణ ఎంత దయనీయంగా ఉందో వివరిస్తూ, ఆడపిల్లలు ఎంత దృఢంగా కృత నిశ్చయంతో పట్టుదలగా ముందుకు ఎదగాలో, అలాగే పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకోవాలని వివరించారు . ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. విజయ్ అధ్యక్షత వహించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా సావిత్రిబాయి గురించి పాటలు ఆలపించారు.. సావిత్రిబాయి మోనో యాక్షన్ కూడా చేశారు. విజయ్ వాణి , డాక్టర్ విజయలక్ష్మి రాసిన చిన్నోడికి ప్రేమతో అనే పుస్తకాలను ఆ స్కూల్ లైబ్రరీకి కానుకగా అందజేశారు ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు యాదగిరి పాల్గొన్నారు.

**పూలే నిత్య స్ఫూర్తి : సీనియర్ జర్నలిస్టు సి.వనజ**

**ఓయూ :** సమాజ సేవలో సావిత్రిబాయి పూలే అందరికీ నిత్య స్ఫూర్తి అని సీనియర్ జర్నలిస్ట్ సి వనజ అన్నారు. సామాజిక సేవలో ఆమెను మించిన వారు మరెవరూ లేరని కొనియాడారు. జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ , ఆంధ్ర మహిళా సభ డిగ్రీ మహిళ కళాశాల ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ బాలిక విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. సావిత్రిబాయి స్ఫూర్తితో నేటితరం యువతులు సమాజ కట్టుబాట్లకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు.మహిళల అణచివేత,దాడులు , లైంగికదాడులు భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాల చారి మాట్లాడుతూ మహిళల విద్య కోసం తన జీవితమంతా పూలే అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఆంధ్ర మహిళా సభ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ డాక్టర్ పి.రజిని మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. పూలే జయంతిని మహిళా టీచర్ల దినోత్సవం గా ప్రకటించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎస్వీ లింగస్వామి, డాక్టర్ సమత రోషిని, వెంకట్, ఆంధ్ర మహిళా సభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఝాన్సీ రాణి ,అధ్యాపక బృందం డాక్టర్ కరుణాదేవి, డాక్టర్ ప్రమీల, హిమబిందు, సంధ్యారాణి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



## ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రి బాయి జయంతి

**నవతెలంగాణ-ఓయూ**

అడ్డగుట డివిజన్ పరిధిలో శుక్రవారం ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. నాయకురాలు సరదా, అంజమ్మ, ఫాతిమా మాట్లాడుతూ. నిజమైన చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలన్నారు. చరిత్రలో త్యాగాలు చేసిన వారిని గుర్తించి వారి పేరు ఎల్లకాలం ప్రజల్లో నిలిచినట్టుగా గుర్తింపు ఇవ్వాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉందన్నారు. ఐద్వా మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

Date: 04/01/2025, Edition: HYDERABAD, Page: 2
Source : https://epaper.navatelangana.com/